

## మైనారిటీల కాంగ్రెస్ ప్రభుత్వం

### కోమటిరెడ్డి వెంకట రెడ్డి

### ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ జిల్లా, నియోజకవర్గ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అంకురీత దీక్ష, ధార్మిక చింతనలతో ముస్లింలంతా నెల రోజులపాటు దీక్షలు చేపట్టారని అన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి కష్టాన్ని అధిగమించే శక్తిని అల్లా మీకు ప్రసాదించాలని కోరారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక పవిత్ర రంజాన్ మాసం అని అన్నారు. అల్లా దీవెనలు ఎల్లవేళలా ఉండాలని, అందరిని చల్లగా చూడాలని, సుఖసంతోషాలు మీ ఇంట నిత్యం నెలవుండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారి అభివృద్ధికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ పండుగను ముస్లింలంతా కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

గురువారం 11, ఏప్రిల్ 2024 పేజీలు - 8


# ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన



నల్గొండ జిల్లా బ్యూరో

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన ఆదేశించారు. బుధవారం ఆమె మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాన్ని ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూములను, ఈవీఎంల క మీష నింగ్ రూములను పరిశీలించారు. స్ట్రాంగ్ రూంల వద్ద ఏర్పాటు చేయాల్సిన సీసీ కెమెరాలు, భద్రత ఏర్పాట్లు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇక్కడే డిఆర్‌సి కేంద్రాలను, స్ట్రాంగ్‌రూముల ఏర్పాటు చేసిన విషయాన్ని తెలుసుకొని గతంలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాస్ రావు, డిఎస్పీ రాజశేఖర్ రాజు, తహసిల్దార్ హ రిబాబ తదితరులు ఉన్నారు.

### సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా

# నేర నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట

### జిల్లాలోని అన్ని ప్రాంతాలలో సిసి కెమెరాల ఏర్పాటే లక్ష్యంగా జిల్లా పోలీసులు కృషి

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి



నల్గొండ జిల్లా బ్యూరో

నేర నియంత్రణ, మెరుగైన సమాజ నిర్మాణం కొరకు సిసిటివి కెమెరాల ప్రాముఖ్యత చాల అవసరమని, జిల్లాలో అన్ని ప్రాంతాలలో ప్రతి చోటా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అప్పుడే నేర నియంత్రణకు అరికట్టవచ్చని జిల్లా ఎస్పీ ఒక ప్రకటణలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా పరిధిలోని పోలీసు శాఖ తీసుకుంటున్న సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరిస్తూ ప్రతి గ్రామాలలో, పట్టణాలలో, వ్యాపార సముదాయాలు, రహదారి కూడలిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేలా దాతలు ముందుకు రావాలని అన్నారు. వీటిని ప్రతి ప్రాంతంలో ఏర్పాటు చేయడం వలన నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో సిసి కెమెరాలు కీలకంగా మారుతాయన్నారు. అనేక కేసులను ఛేదించడంలో, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల, ఇతర నేరాలు జరిగినప్పుడు సిసి కెమెరాల ద్వారా నిందితులను గుర్తించి బాధితులకు న్యాయం చేయడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని అప్పుడే నేరాలను నియంత్రించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రశాంత వాతావరణం కల్పించేలా చేయడంలో సిసి కెమెరాలు ఉపయోగపడతాయని అన్నారు.

# డిజిటల్ స్క్రీనింగ్ ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి ఆలయ సన్నిధిలో భక్తుల సౌకర్యార్థం డిజిటల్ స్క్రీనింగ్ ఏర్పాటు చేయుటకు ఆలయ ఈవో భాస్కర రావు, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయితో కలసి ఆలయ పరిసరాలన్నీ కలియ తిరిగి పరిశీలన చేశారు. అదేవిధంగా ప్రతి శుక్రవారము, శనివారము, ఆదివారము రోజులలో కొండపైన సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించుటకు గాను సంగీత భవనము ఏర్పాటు చేయువరకు తాత్కాలికముగా సాంస్కృత కార్యక్రమములు నిర్వహించుటకు గాను ఆలయ అధికారులతో స్థల పరిశీలన చేశారు. వీరి వెంట డిఈఓ దోర్బల భాస్కర్ శర్మ, ఈ ఈ రామారావు, దయాకర్, నర్సింగ్ రావు, ఆలయ అధికారులు ఉన్నారు.



# మోడీ ప్రధాని కావటం ఖాయం

### నల్గొండలో బీజేపీ గెలుస్తుంది : సైదిరెడ్డి

### నల్గొండలో బీఆర్‌యస్ పార్టీ పని అయిపోయింది

### బీజేపీ గెలుస్తుంది : పిల్లి రామరాజు




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బీజేపీ పార్టీ నల్గొండలో గెలవడం ఖాయం అని నల్గొండ ఎంపి అభ్యర్థిసైదిరెడ్డి అన్నారు. బుధవారం పిల్లి రామరాజు మొదటి రోజు బీజేపీ జిల్లా కార్యాలయంకు వచ్చిన సందర్బంగా అయినా కుస్వాగతం పలికి జిల్లా అధ్యక్షులు నాగం. వర్షిత్ రెడ్డి పిల్లి రామరాజుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నల్గొండ పార్లమెంట్ పరిధిలో 50వేయిల ఉద్యోగంలు కలిపిస్తా అని కాంగ్రెస్ దొంగ, అబద్ధం ప్రచారంతో అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ మంత్రులు చాయ్ కోసమే హెలికాప్టర్‌లో వస్తారు అని అభివృద్ధి ఏమాత్రం పట్టడం లేదు అని అయినా విమర్శలు చేశారు. ఎంపి ఎన్నికల్లో తెలంగాణలో అత్యంత స్థానాలు గెలుస్తుంది అందులో నల్గొండలో కాషాయం జెండా ఎగురుతుంది అని ఆయన అన్నారు బీజేపీ నాయకుడు పిల్లి రామరాజు మాట్లాడుతూ తెలంగాణ లో బీ. ఆర్. యస్ పార్టీ పని అయిపొయింది అని నల్గొండ లో ఒక్క నియంత పరిపాలన ఉండేది అని బీజేపీ లో చేరటం నా అదృష్టంగా భావిస్తున్నాను అని ఆయన అన్నారు. బీజేపీ లోకి వచ్చిన ప్రతి నాయకుడు ప్రతి కార్యాకర్తలు కు ధన్యవాదములు తెలుపుచున్న అని అయన అన్నారు. ప్రతి ఇంటికి పోయి ఓట్లు బీజేపీకి వేపించి నల్గొండ యమ్. పి ఎన్నికల్లో బీజేపీ పార్టీని అత్యధికముగా గెలిపించుటకు నా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ విలేకరుల సమావేశం లో జిల్లా అధ్యక్షులు నాగం. వర్షిత్ రెడ్డి నల్గొండ యమ్ పి అభ్యర్థి సైదిరెడ్డి, పిల్లి రామరాజు, రాష్ట్ర కార్యాదర్శి మాదగోని. శ్రీనివాస్ గౌడ్ బీజేపీ రాష్ట్ర నాయకులు కె.శ్రీదేవి రెడ్డి, పోతేపాక. సాంబాయ్య, రమణ ముదిరాజ్ గాయం భూపాల్ రెడ్డి, లింగ స్వామి,నల్గొండ మండల అధ్యక్షులు రామకృష్ణ జిల్లా మహిళా అధ్యక్షురాలు, నాగయ్య అశోక్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీటీసీ


వివరాలు 8లో

# పీడీఎస్ బియ్యం పట్టివేత..

## 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత...

## విశ్వసనీయ సమాచారంతో తమ సిబ్బందితో తనిఖీలు నిర్వహించిన ఎస్సై సైదిరెడ్డి...



చింతలపాలెం మేజర్ న్యూస్: అక్రమంగా నిల్వ ఉంచిన 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుబడిన ఘటన చింతలపాలెం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్సై సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చింతలపాలెం గ్రామానికి చెందిన షేక్ లాల్ సాహెబ్ స్థానిక వెంకటేశ్వర స్వామి గుడి పక్కన ఇంట్లో రహస్యంగా 30 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తమ సిబ్బందితో తనిఖీలు నిర్వహించగా ఆ ఇంటి వద్ద 30 క్వింటాల బియ్యం పట్టుకోవడం జరిగింది. అతనిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయడం జరిగిందని విలేకలరు సమావేశంలో తెలిపారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఎలక్ట్రికల్ వర్క్ షాప్ దగ్ధం







నూతనకల్, మేజర్‌న్యూస్ : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఎలక్ట్రికల్ వర్క్ షాపు దగ్ధం అయిన సంఘటన మంగళవారం రాత్రి మండల పరిధిలోని దిర్శనపల్లి అడ్డరోడ్డు వద్ద చోటు చేసుకుంది. స్థానికులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీ లక్ష్మీ ప్రియ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ వర్క్స్ షాపు యజమాని గంట మధుసూదన్ దుకాణంలో దినసరి చర్యలో భాగంగా దుకాణాన్ని మూసివేసి ఇంటికి వెళ్లారు. బుధవారం ఉదయాన్నే వచ్చి చూసేసరికి దుకాణంలో గల ఎలక్ట్రికల్ సామాన్లు పూర్తిగా కాలిపోయాయని తెలిపారు. ఈ ఘటనలో సుమారు లక్ష రూపాయల విలువగల వస్తువులు, మిషను, కటింగ్ మిషన్లు, టెక్స్ బేరింగ్లు కాలిపోయి నష్టం వాటిల్లిందని బాధితులు రోధిస్తున్నట్లు వారు తెలిపారు.

# జీఎస్‌టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ : జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలుపుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్‌టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్‌టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్‌టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్‌టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్‌టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిటైల్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలుపులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్‌టీ కౌన్సిల్ ఏర్పడింది. గతంలో పరోక్ష ప్రత్యక్ష పన్నుల వసూలు ఉండేది. ఇప్పుడు మొత్తం పన్నులను మూడు కేటగిరీలుగా విభజించి పన్నులు వేయాలని నిర్ణయించారు. జీఎస్‌టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి తారక రామారావు కొత్తచట్టం వలన రూ.11వేల కోట్ల భారం తెలంగాణపై పడుతుందని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇన్ని భారాలు పడితే దేశ ప్రజలపై ఎంత భారం పడుతుందో తలుచుకుంటేనే కడుపు తరుక్కుపోతోంది. ముందూ వెనకా ఆలోచించకుండానే టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం అడిగిందే తడవుగా జీఎస్‌టీని ఆమోదించిన ఫలితంగా ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయి. వస్తుసేవల పన్ను విధానంలో మార్పులు జరగాలంటే కేంద్రానికి ఇష్టం లేకుండా ఏదీ జరగదు. కౌన్సిల్‌లో 75శాతం మంది ఆమోదిస్తేనే అమలు జరుగుతుంది. కానీ మొత్తం రాష్ట్రాల ఓటు విలువ 66.6శాతం మాత్రమే. అందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో ఉన్న హక్కును పోగొట్టుకొని, బీడీ పరిశ్రమకు మిషన్ భగీరథకు పన్ను మినహాయించాలని కోరడం అత్యంత విచారకరం. జీఎస్‌టీ అమలు కాకముందే రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం పెరిగింది. భవిష్యత్‌లో ఇంకా పెరుగుతుంది. తెలంగాణలో పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవాలు ఏమిటో బయటపెట్టారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏంలాభం? జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ : ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృాఎషి మొత్తం ప్రకృాఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృాఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆవుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్దాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృాఎద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ వుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!

అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్ర ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

# ఇదేనా సుపరిపాలన ?

ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు వూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది.

### భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ

## ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొన్న పొట్టోళ్ల శ్యామ్ గౌడ్



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో ఆయన అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. నియోజకవర్గ స్థాయి సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఎంపీగా చామల కిరణ్‌కుమార్ రెడ్డిని కార్యకర్తలు,నాయకులు సమిష్టిగా కృషి చేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం సూచించిన ట్లు శ్యామ్ గౌడ్ తెలిపారు.

### కె యన్ ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## జ్యోతిరావు బాపులే జయంతి




మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః కెయన్‌ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ వన్, టూ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.భిక్షమయ్య అధ్యక్షతన జ్యోతి రావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరాజు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భిక్షమయ్య మాట్లాడుతూ జ్యోతిబాపూలే వర్ణాధిక్యతను నిరసిస్తూ అణగారిన వార్గల అభివృద్ధికి కృషి చేసాడని స్త్రీల విద్య కోసం పరితపించినాడని, తన జీవితాన్ని బలహీన వర్గాల ప్రజల కోసం త్యాగం చేసినాడని, సాంఘిక దురాచారాలు, మూఢనమ్మకాలపై పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఈ రామిరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ యన్ కోటయ్య, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ జె నరేందర్ రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్స్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన తగుళ్ల వెంకన్న



శాలిగౌరారం మేజర్ న్యూస్ః శాలిగౌరారం జెడ్పీహెచ్‌ఎస్‌లో పీఈటీగా విధులు నిర్వహిస్తున్న తగుళ్ల వెంకన్నకు ఉస్మానియా యూనివర్సిటి వ్యాయమ విద్యలో పిహెచ్‌డి పట్టాను అందజేసింది. పాలమూరు యూనివర్సిటి విసి ప్రోఫేసర్ ఎల్బీ లక్ష్మీకాంత్ రాథోడ్ పర్యవేక్షణలో ఎఫెక్ట్ ఆఫ్ స్ట్రెంత్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ మోటర్ క్వాలిటీస్ అండ్ ఫిజియోలాజికల్ వేరబుల్స్ అమాంగ్ మిడిల్ డిస్టెన్స్ అండ్ లాంగ్ డిస్టెన్స్ రన్నర్స్ ఆఫ్ ఉస్మానియా యూనివర్సిటీ అనే అంశంపై పరిశోధన చేసినందుకు ఓయూ డాక్టరేట్ పట్టాను అందజేసింది. వెంకన్నకు తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## బిజెపి ఓబీసీ మోర్చా భువనగిరి పట్టణ అధ్యక్షులుగా కట్కమోజు ఉషా కిరణ్



భువనగిరి, మేజర్‌న్యూస్ ః బిజెపి ఓబీసీ మోర్చా భువనగిరి పట్టణ అధ్యక్షులుగా కట్కమోజు ఉషా కిరణ్ నియామకంను పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం చేతుల మీదగా పత్రంను అందజేసారు. ఈ సందర్బంగా ఉషా కిరణ్ మాటలాడుతు తాను గతంలో బూత్ అధ్యక్షునిగా,యువమోర్చా పట్టణ కార్యదర్శిగా,ఉపాధ్యక్షుడిగా,ఓబిసి పట్టణ ప్రదాన కార్యదర్శిగా పలు పదవులను నిర్వహించడం జరిగినదని తెల్పారు. తనపై నమ్మకంతో ఈ భాధ్యతలను అప్పగించినందుకు ధన్యవాధంలు తెల్పారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్ధి బూర నరస్య గౌడ్ గెలుపు కోసం కృషి చేస్తానని తెల్పారు. తన నియామకంనకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దుర్గపతి లక్ష్మీనారాయణ గౌడ్,బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం,మున్సిపాల్ వైస్ చైర్మన్ మాయ దశరథ,యూవ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్,బిజెపి నాయకులు జెనపల్లి శ్యాంసుందర్ రెడ్డి,పట్నం శ్రీనివాస్,చందా మహేందర్ గుప్తా పాల్గోన్నారు.

## కబ్జాకు గురవుతున్న కోదాడ పెద్ద చెరువు

### అధికారులు చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు



కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ పెద్ద చెరువు కబ్జాకు గురవుతోంది. ఈ వేసవిలో నీటిమట్టం అత్యల్పస్థాయికి పడిపోయింది. ఇదే అధునుగా భావించిన అక్రమార్కులు చెరువు భూమిని కలుపుకునేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. పట్టణంలో టీడీపీ ఆఫీస్ పరిసర ప్రాంతంలో చెరువు భూమిని కలుపుకునే నిమిత్తం మట్టిపోసి చదును చేశారు. ఉన్నతాధికారులు స్పందించి చెరువు భూమి కబ్జాకు గురికాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కీచక ఉపాధ్యాయుడిని ఉద్యోగం నుంచి తొలగించాలి

మోత్కూర్ మేజర్ న్యూస్ః గుండాల మండల కేంద్రంలో విద్యాబుద్దులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు వక్రబుద్ధితో విద్యార్దులతో అసభ్యంగా ప్రవర్తించిన మాధవరెడ్డిని ఉద్యోగం నుంచి తొలగించి కఠినంగా శిక్షించాలని జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నేటి సమాజంలో ఆడపల్లిలుగా పుట్టడమే పాపం అయిపోయిందని, అమ్మాయిలకు ఎక్కడ రక్షణ లేకుండా పోయిందని, రోజురోజుకు అమ్మాయిలపై అఘాయిత్యాలు, కామాంధుల ఆగడాలు పెరుగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చాక్లెట్ల ఆశ చూపి విద్యార్ధులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు మాధవరెడ్డిపై పోక్సో కేసు నమోదు చేసి విధుల నుండి తొలగించాలని డీఈఓ, ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

### హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న

## సభావత్ రవీందర్‌ను పరమార్శించిన ఎమ్మెల్యే



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః పోలేపల్లి వెంకట్ నాయక్ తండ గ్రామానికి చెందిన సభావత్ రవీందర్ ఇటీవల కడుపునొప్పితో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కొరకు వారి కుటుంబ సభ్యులు వారిని హైదరాబాద్‌లోని మ్యాక్స్ క్యూర్ హాస్పిటల్ నందు అడ్మిట్ చేశారు. మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలునాయక్ వారిని హాస్పిటల్ నందు పరమార్శించి డాక్టర్లతో మంచి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వారి వెంట దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడిత్య దేవేందర్ నాయక్, మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ ఉన్నారు.

## చిరుధాన్యాలతో పోషక విలువలపై మహిళలకు శిక్షణ



గరిడేపల్లి మేజర్ న్యూస్ః కె.వి.కె. గడ్డిపల్లిలో షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళికలో భాగంగా షెడ్యూల్డ్ తెగలకు చెందిన మహిళలకు చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారిపై 3 రోజుల శిక్షణలో భాగంగా కెవికె డైరెక్టర్ ఘంటా అమరేందర్ రెడ్డి మహిళలను ఉద్దేశించి చిరుధాన్యాలు యొక్క ప్రాముఖ్యతను ఆహారంలో చిరుధాన్యాలు ఉపయోగించటం, ఆరోగ్యంతో పాటు స్వయం ఉపాధిని పొందవచ్చని తెలిపారు. కెవికె ఇంచార్జీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి. నరేష్ మహిళలు గ్రూప్స్‌గా ఏర్పడి ఇంటి దగ్గరే ఉండి చిరుధాన్యాలతో ఉత్పత్తులను తయారు చేసుకుని మార్కెటింగ్ చేసుకోవడం ద్వారా ఉపాధి పొందొచ్చు అన్నారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్. సుగంధి చిరుధాన్యాల యొక్క పోషక విలువలను తెలియజేసి వాటితో విలువ తయారీ విధానంలో చిరుధాన్యాలు అయిన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు మొదలైన వాటితో చేసుకోదగు రాగి లడ్డు, జొన్న మురుకులు, చెక్కలు, బేకరి ఉత్పత్తులపై ప్రాక్టికల్ సెషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు, ఏ. కిరణ్‌తో పాటు గారకుంట తండా నుండి 30 మంది మహిళలు పాల్గొన్నారు.

## పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

మునగాల,మేజర్ న్యూస్ మునగాల మండల ఆకుపాములలో అనారోగ్యమతో బాధపడుతున్న కొరిపల్లి వెంకన్నకు మందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసం సరుకులు నగదు అందజేసారు. ఈ కార్యక్రమంలో పందిరి ఫండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సెక్రెటరీ ఇమ్మడి సతీష్ బాబు, గౌరవ సలహాదారు యస్ యస్ రావు, గ్రామస్థులుయం పిటిసీ చింతల శ్రీను, పొలంపల్లి వేంకటేశ్వర్లు, జిల్లెపల్లిగోపి, వెంకట్రామయ్య, బాబు, అర్జున్, బీ.గోపి ఉన్నారు.

### "ఆరు గ్యారంటీ"పథకాలకు ఆకర్షితులై

# బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన సుంకిశాల నాయకులు



వలిగొండ, మేజర్‌న్యూస్ఃఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన "ఆరు గ్యారంటీ"పథకాలను ప్రజలకు ఇస్తున్న సందర్భంగా మండల పరిదిలోని సుంకిశాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు సుమారు 200 మంది బీఆర్ఎస్‌ను వీడి భువనగిరి ఎమ్మెల్యే రకుంభం అనిల్ కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కుంభం మాటలాడుతు పేదలకు కేవలం కాంగ్రెస్ పార్టీలోనే న్యాయం జరుగుతుందని అన్నారు. అందరికి కాంగ్రెస్ పార్టీలో న్యాయం చేస్తానని తెల్పారు. చేరిన వారిలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పోలేపల్లి స్వామి, మొగిలిపాక నరసింహ, కొండల్‌రెడ్డి,ఎండోమెంట్ డైరెక్టర్ బాలకృష్ణ, మాజీ పాల సంఘం చైర్మన్, రాచమల్ల శంకరయ్య,పాల సంఘం చైర్మన్ పరమేష్, బుచ్చిరెడ్డి చేరినారు.

# ఘనంగా ముస్లింలకు ఇఫ్తార్ విందు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని జామ్ మసీదులో కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల శాఖ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాని పురస్కరించుకొని ముస్లింలకు ఇఫ్తార్ విందుని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలు అందరూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, పట్టణ, మండల శాఖల అధ్యక్షులు భారత లవ కుమార్, పాక మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, సయ్యద్ సాదిక్ ఆరిఫ్, షరీఫ్, అజ్గర్, అజస్, అబ్బాస్ అన్వర్ జమీల్ పాల్గొన్నారు.

***నల్గొండ టౌన్ :*** ప్రేమ అనురాగాలకు ప్రత్యేక ఇఫ్తార్ విందులని బహుజన సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్.కె చాంద్ పాషా, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ అన్నారు. బహుజన సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని దారిషాపా కాలనీలో ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు. సోదర భావాన్ని పెంపొందిస్తారని అన్నారు. ఈ సందర్భంగా వారు జిల్లా ప్రజలకు రాష్ట్ర ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మసియోద్దీన్, బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ పంబాల అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల కాశీరాం, నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, ఎండీ.నజీర్ ఎండి రషీద్, తాజుద్దీన్, సయ్యద్ ఫయాజ్, ఎండి ఇబ్రహీం పాల్గొన్నారు.



***కోదాడ టౌన్ :*** యర్రవరం గ్రామంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. మాజీ సర్పంచ్



వీరేపల్లి సుబ్బారావు, పీఏసీఎస్ చైర్మన్ నలజాల జగన్నాథం, బాషబోయిన భాస్కర్ రావులు హాజరయ్యారు. ఇస్లాం మతస్తులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షుడు లతీఫ్, నాగుల్ మీరా, నాగేంద్ర ప్రసాద్, ఇస్లాం మతస్తులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో మినీ స్టేడియం ఎదురుగా ఎంఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నిర్వాహకులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని, రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు యాస సాంబా రెడ్డి, రైతులు తీగల మల్లారెడ్డి,నాగం సుధీర్ రెడ్డి, దేవి రెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, గూడెం వెంకట్ రెడ్డి, జక్కుల శంబయ్య తదితర రైతులు పాల్గొన్నారు.

# కానూరు వెంకటేశ్వరరావు తాతకు విప్లవ జోహార్లు



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని కామ్రేడ్ గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య ఆధ్వర్యంలో కానూరి వెంకటేశ్వరరావు తాత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కానూరి చిన్నతనం నుంచే అభ్యుదయ భావాలతో పోరాటాల్లోకి వచ్చారని వారు ప్రజల్లో తిరుగుతూ ప్రజల కష్టాలను బాధలను పాటల రూపంలో రాసి పాడి ప్రజలను చైతన్యపరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజ్ మధు, నాయకులు గడ్డం శ్రీను, చీమల నరేష్, ముప్పాని మధు, గడ్డం పాపయ్య, ఉప్పుల మణికుమార్, రవి, మేడి వెంకన్న, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం చర్యలు

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి

*నల్గొండ జిల్లా బ్యూరో*

రాజకీయ పార్టీల సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించినప్పుడు వ్యక్తుల మధ్య వివిధ వర్గాల్లో మత పరమైన, కులం, భాషా, ఆధారంగా రెచ్చగొట్టడం, ఎవరైనా సరే ఒక వ్యక్తిని ఫలానా అభ్యర్థికే బలవంతంగా ఓటు వేయమనటం చేస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ చందనా దీప్తి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం రాజకీయ పార్టీల నాయకులు సభలు, ర్యాలీలు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. మీటింగులు, ర్యాలీలు నిర్వహించే సమయంలో భారతీయ పౌరుల్లో వివిధ వర్గాల్లో మతపరమైన తెగ, కులం, వర్గం, భాషా పరమైన అంశం ఆధారంగా రెచ్చగొట్టడం, ప్రేరేపించడం లేదా శత్రుత్వాన్ని పెంచడం విద్వేషాన్ని రెచ్చగొట్టడం చేయటం చేసేత మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కేసులు నమోదు చేయబడతాయన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



చింతపల్లి, మేజర్‌న్యూస్ : తీదేడు గ్రామానికి చెందిన బొడ్డు వెంకటయ్య - అలివేలు కుమారుడు శ్రీశైలం - నందిని వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పి.ఏ.సి.యస్ డైరెక్టర్ తిరుమణి పాపయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్రు రామారావు, ఉలుపాల పురుషోత్తం రెడ్డి, మర్రు శ్రీనివాసరావు, శివర్ల పర్వతాలు, గంటెల ఆంజనేయులు, వీరమల్ల వెంకటయ్య, రాశిక పాండయ్య, మర్రు సురెందర్ రావు, శివర్ల రాములు, మల్లయ్య, శివర్ల నర్సింహ, చిన వెంకటయ్య పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన

## ఎస్సై అనిల్ రెడ్డి





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : నెమలిపురి గురుకుల పాఠశాల విద్యార్థులకు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో ఎవరిని ఉద్దేశించి అసభ్య పోస్టులు పెట్టినా నేరం అవుతుందన్నారు. బ్యాంక్ ఖాతా, యూపీఐ వివరాలు ఎవరికి తెలియకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీసు కళాబృందం వారు ఆట పాటలతో అవగాహన కల్పించారు. గురుకుల కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ కవితారాణి, పోలీసులు శివరాం, శ్రీనివాసరావు, వెంకటనారాయణ, చంద్రశేఖర్, శ్రీనివాస్, యల్లయ్య, గోపి, నాగార్జున, కృష్ణచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గీతం స్కాలర్ అనుపమకు పీహెచ్‌డీ



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హై దరాబాద్ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థిని ఎన్.అనుపమ డాక్టరేట్ అర్హత సాధించింది. 'తరగతి అసమతుల్యత డేటా స్ట్రీమ్ లలో సమర్ధవంతమైన అభ్యాసం కోసం నూతన అల్గారిథమిక్ విధానం'అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ వదలి రవిశంకర్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు, డేటా స్ట్రీమ్ లలో తరగతి అసమతుల్యత సవాలు సమస్యను పరిష్కరించడంపై ఈ పరిశోధన దృష్టి సారించిందని, ఇది మెషీన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్ రంగంలో కీలకమైన అంశమని తెలిపారు. స్ట్రీమింగ్ డేటా దృష్టాల్లో ఎదురయ్యే తరగతి అసమతుల్యత సమస్యలను తగ్గించడానికి ఆమె అధ్యయనం వినూత్న అల్గారిథమిక్ పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నించిందన్నారు. ఖచ్చితమైన పరిశోధన, ప్రయోగాల ద్వారా, అనుపమ ఐఓఎస్ డిఎస్, ఐఎఫ్ఎస్సి డిఎస్,ఐయుఎస్ డిఎస్, ఎంఓఐఎస్డిఎస్ అనే నాలుగు నూతన పద్ధతులను పరిచయం చేసిందని, ప్రతి ఒక్కటీ డేటా స్ట్రీమ్ లలో తరగతి అసమతుల్యతలను సమర్థంగా నిర్వహించడంలో మంచి ఫలితాలను అందిస్తోందని డాక్టర్ రవిశంకర్ వివరించారు. అనుపమ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవి ద్యాలయం,హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం రెసిడెంట్ డైరక్టర్ డీసీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డెరైక్టర్ ప్రొఫెసర్ బి.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య ,కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ మహబూబ్ బాషా షేక్స్,పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు ,సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటుతో వాత పెడతాం

- గౌడ్‌లను విస్మరిస్తే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పుట్టగతులు ఉండవు
- ఒక్క టికెట్ కేటాయించకపోవడం వివక్షగా భావిస్తున్నాం
- గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో బలమైన సామాజిక వర్గంగా ఉన్న గౌడులకు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క టికెట్ కేటాయించకపోవడం ఆ పార్టీకి తీరని నష్టమని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ వెల్లడించారు. బలమైన గౌడులను విస్మరిస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తమ సత్త చాటడం ఖాయమని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న వారసత్వాన్ని వునికి వుచ్చుకున్న గౌడ సామాజిక వర్గం, అన్నీ వర్గాలతో కలిసి మెలిసి ఉంటు... తెలంగాణ రాష్ట్ర సాధన లో వీరోచితమైన పాత్ర పోషించి రాష్ట్ర సాధన లో ముందడుగు వేసిన విషయం తెలియంది కాదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రెండు పార్లమెంట్ టిక్కెట్లు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఈ దఫా గౌడ్ లకు మొండి చేయి చూపడం వివక్షగా భావిస్తున్నామని పేర్కొన్నారు. గౌడ వర్గానికి సామాజిక గౌరవం కాంగ్రెస్ పాలనలో దక్కకపోవడం కండనీయమని వాపోయారు. ఒక వైపున రాహుల్ గాంధీ కుల గణన ,సామాజిక న్యాయం గురించి మొన్న జరిగిన తుక్కుగూడ సభలో గంటాపదంగా చెప్పిన విషయం తెలంగాణ ప్రజలు మర్చిపోలేదన్నారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సామజిక న్యాయానికి తూట్లు పొడిచి ,గౌడ సామాజిక వర్గానికి మొండి చేయి చూపడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధినాయకత్వం ఇప్పటికైన బిసి గౌడ సామాజిక వర్గాన్ని గుర్తించి గౌరవించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీకి ఎన్నో ఏండ్లుగా సేవ చేస్తున్న మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ గౌడ్, గతంలో కంటేస్టేడ్ ఎంపి గా పోటిచేసిన పల్లే లక్ష్మణ్ గౌడ్ లాంటి ఎంతోమంది ఉద్దండ నేతలున్నా ... అవకాశం ఇవ్వకపోవడం గర్హనీయమని అన్నారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ఇచ్చిన సామాజిక గౌరవాన్ని కాంగ్రెస్ కూడా పాటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటుతో వాత పెట్టి, తమ చైతన్యం, సత్తా చూవుతామని అంబాల నారాయణ గౌడ్ స్పష్టం చేశారు.

# సామాజిక కార్యకర్త చేపూరి శంకరయ్య సేవలు హర్షణీయం

## మెగా రక్త దాన శిబిరం ప్రారంభోత్సవంలో మాజీ కార్పోరేటర్ లక్ష్మీప్రసన్న



వనస్థలిపురం,మేజర్ న్యూస్ః తలసేమియా బాధితులకు రక్తం అందించేందుకు మదర్ తెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకరయ్య ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని సాహెబ్‌నగర్ కళ్యాణ మండపంలో బుధవారం మెగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులు, స్తానికులు వచ్చి రక్త దానం చేయగా వారిని ఆమె అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తలసేమియా బాధితులకు సకాలంలో రక్తం అందకపోవడం వల్ల భారత దేశంలో ప్రతి రోజు 12 వేల మంది చనిపోతున్నారన్నారు. తలసేమియా బాధితులకు కోసం రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. సమాజ హితం కోరుతు శంకర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయని ఆమె కొనియాడారు. కోవిడ్ సమయంలో పేదలకు నిత్యావసర సరుకులు, పండ్లు, మందులు పంపిణీ చేయడం, బాధితులను దగ్గరుండి ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయించడం లాంటి సేవలు హర్షణీయమన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికి చేపూరి శంకరయ్య పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆకృతి సుదాకర్, ఎస్‌సిఆర్‌పిఎస్ చైర్మన్ గంగం శివశంకర్, బోద రాజశేఖర్, నిమ్స్ సూపరింటెండెంట్ యాదయ్య, కేంద్ర ఫిలం సెన్సార్ బోర్డు సభ్యులు కృష్ణాదిశేష పెంటపాటి, ఎస్సీ వెల్ఫేర్ అధ్యక్షులు పి. జగ్‌మోహన్, రాజు, రమేష్ నాయుడు, మదర్ తెరిస్సా సొసైటీ సభ్యులు చేపూరి సునీత, గంజి వెంకటేశం, మేరీ, చైతన్య, అనూష, అర్జున్, వైద్య సిబ్బంది అశోక్‌రెడ్డి, శ్రీనివాస్, అనురాధ, గౌతమి తదితరులు పాల్గొన్నారు.



# జలమండలి ఆధ్వర్యంలో 101 చలివేంద్రాల ఏర్పాటు

- రంజాన్ కు ప్రత్యేక ఏర్పాట్లు - జలమండలి ఎండి సుదర్శన్ రెడ్డి




హైదరాబాద్ మెజార్ న్యూస్ (సిటీ ప్రతినిధి): వేసవి తాపం వల్ల ఏర్పడే ప్రజల దాహార్తిని తీర్చేందుకు జలమండలి సిద్ధమైంది. వివిధ అవసరాల కోసం బయటకి వచ్చే సామాన్య ప్రజలు, ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చేందుకు నగరంలో ప్రధాన ఆసుపత్రులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రైతు బజార్లు, మార్కెట్లు, ప్రధాన కూడళ్లు.. తదితర ప్రాంతాల్లో తాగునీరు సరఫరా చేయనుంది. ఇందు కోసం ఆయా ప్రాంతాల్లో చలివేంద్ర కేంద్రాల్ని ఏర్పాటు చేస్తోంది. ఓఆర్ఆర్ పరిధిలో 70, జీహెచ్ఎంసీ పరిధిలో 31.. మొత్తం 101 కేంద్రాల్ని ఏర్పాటు చేస్తోంది. వీటిలో ఇప్పటికే నాలుగు కేంద్రాలు ప్రారంభమై అందుబాటులోకి వచ్చాయి. రంజాన్ నేపథ్యంలో.. మక్కా మసీదు దగ్గర వాటర్ క్యాంపులు ఏర్పాటు చేయనుంది. వాటర్ బాటిల్స్, ప్యాకెట్ల ద్వారా నీరు అందజేస్తారు. మసీదులున్న ఇతర ప్రాంతాల్లో జలమండలి ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేయనుంది. చలివేంద్రాల ఏర్పాటుతో తాగు నీటితో పాటు మురుగు నీటి నిర్వహణ కూడా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటోంది. సీవరేజీ ఓవర్ ఫ్లో కాకుండా ఉండేందుకు జెట్టింగ్ మిషన్ ద్వారా మ్యాన్ హోళ్లను శుభ్రం చేయనున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులకు,ప్రజలకు రంజాన్ పండుగ శుభకాంక్షలు తెలిపిన ఎస్.ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులకు,ప్రజలకు,మీడియా ప్రతినిధులకు,మిత్రులకు,శ్రేయోభిలాషులకు టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా తరపున ప్రత్యేకంగా రంజాన్ పండుగ (ఈద్ -ఉల్ -ఫితర్) శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సేనీ తెలిపారు. ఈ సందర్భంగా తన కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కేవలం తెలంగాణ రాష్ట్రమే కాకుండా యావత్ భారతదేశంలో నివసించే అన్ని కుల,మతాల ప్రజలందరు సుఖ,సంతోషాలతో,అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని,ప్రపంచంలో భారతదేశం అన్ని రంగాల్లో మరింత ముందుకు దూసుకుపోవాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు ఆయన చెప్పారు.

# దిల్‌షాద్‌నగర్‌లో శ్మశాన వాటిక స్థలంను స్వాధీనం చేసుకున్న ఆసిఫ్‌నగర్ మండల అధికార సిబ్బంది



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ రెవెన్యూ విలేజ్ మెహిదీపట్నంలోని దిల్‌షాద్‌నగర్‌లోగల సుమారు 200 గజాల శ్మశాన వాటిక స్థలాన్ని ఆసిఫ్‌నగర్ మండల అధికార,సిబ్బంది కబ్జాదారులనుంచి రక్షించి,బుధవారం అట్టి స్థలంలో ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేశారు. ఈ స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి తెలిపిన వివరాల ప్రకారం....టి.ఎస్.నెం.15,బ్లాక్ -ఎన్,వార్డు నెం.21,గుడిమల్కాపూర్ రెవెన్యూ విలేజ్ పరిధిలోగల 200 గజాల శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జాదారులనుంచి కాపాడి,అక్కడ ప్రత్యేకంగా తహసిల్దార్ జ్యోతి ఆదేశాలమేరకు ప్రత్యేకంగా ప్రభుత్వ బోర్డును అమర్చడం జరిగిందని డిప్యూటీ తహసిల్దార్ సునీల్‌కుమార్ తెలిపారు. ఈ స్థలంవద్ద ప్రభుత్వ బోర్డును అమర్చడంలో ఆర్.ఐ. సురేష్,మండల సర్వేయర్ ధనశ్రీతోపాటు మండల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ : రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో
భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందిపుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హెూమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 27,43,764.

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీటీసీ



బీబీనగర్, మేజర్ న్యూస్ ః భువనగిరి నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో బుధవారం నిర్వహించగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని వెంకిర్యాల ఎంపీటీసీ గండు వసంత బస్వయ్య యాదవ్ పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు



దేవరకొండ మేజర్ న్యూస్ః దేవరకొండ నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ముస్లిం మైనార్టీ సోదర సోదరీమణులు ఆనందాల మధ్య రంజాన్ వేడుకలు జరుపుకోవాలని ఎమ్మెల్యే బాలునాయక్ ఆకాంక్షించారు. ముస్లీం సోదరులు అత్యంత పవిత్రంగా, భక్తి ఉపవాసాలతో జరుపుకునే పెద్ద పండుగ రంజాన్ పండుగ అని తెలియజేశారు. రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు అల్లాను వేడుకుంటు నెల రోజుల పాటు పవిత్రమైన ఉపవాస దీక్షలు ఉంటూ జరుపుకునే పండుగ వారి కుటుంబాలలో ఆనందాలను విరజల్లాలని తెలియజేశారు. హిందు – ముస్లీం భాయ్ భాయ్ అనే లౌకికవాదతత్వాన్ని కాంగ్రెస్ పార్టీ విడనాడలేదని అన్నారు. అన్ని మతాలను, కులాలను సమానంగా చూడడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.



***<u>కోదాడ టౌన్ :</u>*** నియోజకవర్గంలోని ఇస్లాం మతస్తులకు ఎమ్మెల్యే పద్మావతి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం మతస్తులంతా శాంతియుత వాతావరణములో రంజాన్ పండుగ జరుపుకోవాలని కోరారు. అల్లాహ్ ఆశీస్సులు మానవాళిపై ప్రసరించాలని ఆకాంక్షించారు.

### ఎమ్మెల్యే కుంభం సమక్షంలో

# కాంగ్రెస్‌లో పలువురు చేరిక



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని కనుమొక్కుల గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి పాక జంగయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ నిర్మల మోహన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు గజ్జి సాయికిరణ్‌తో సహా 20 మంది బుధవారము భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేశం యాదవ్, కొట్టం కరుణాకర్ రెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, ఉపనదుల వెంకటేశం యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రవి, మాజీ సర్పంచ్ శంకర్, రమేష్ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షుడదు తిరుమలేష్, కోట సత్తిరెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు ముదిగొండ రాములు, గజ్జి ఎట్టయ్య, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి





నూతనకల్, మేజర్‌న్యూస్ : ఇటీవల మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యాస శంభారెడ్డి చిత్రపటానికి, బుధవారం మృతి చెందిన గుండగాని సత్తెమ్మ మృతదేహానికి మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డిలు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాస శంభారెడ్డి,గుండగాని సత్తెమ్మల మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు కట్ట మల్లారెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న, పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ 2 పన్నాల రమా మల్లారెడ్డి, మండల నాయకులు బండపల్లి సాగర్, జటంగి గణేష్ యాదవ్, బంటు బద్రి, కందుకూరి శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నెల్లుట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# దాతలు గడ్డి అందించాలని వినతి

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : పెనుగంచిప్రోలు తిరుపతమ్మ దేవస్థానం వద్ద ఉన్న గోశాలలో పశుగ్రాసం కొరత ఏర్పడిందని ఆలయ ఈఓ తెలిపారు. భక్తులు తమ శక్తికొలది పశుగ్రాసాన్ని తీసుకొనివచ్చి గోశాలలో అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం కోసం 9949932558 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

# విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి



మోత్కూర్, మేజర్‌న్యూస్ ః భువనగిరిలోని సాయి కన్వెన్షన్ హాల్లో నేడు జరిగే భారతీయ జనతా పార్టీ విస్తృత కార్యకర్తల సమావేశంను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి కోరారు. బుధవారం మోత్కూర్‌లో స్థానిక ఎస్వీం పాఠశాలలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతే బూతు అధ్యక్షులు, ఆ పైస్థాయి ఉన్న నాయకులుందరూ ఈ సమావేశానికి హాజరుకావాలని, సమావేశానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జీ అజయ పాటిల్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ఎస్ఎస్ ప్రభాకర్, బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ హాజరవుతున్నారని తెలిపారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకుల కొంతం నాగార్జున రెడ్డి, దొంతి నర్సింహారెడ్డి, గౌరు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చేకూరి మల్లేశం, అరే శ్రీనివాస్, కార్యదర్శి కందుకూరి ప్రకాష్, సోషల్ మీడియా కన్వీనర్ జినుకల దశరథ, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఎడ్ల రాము, కిసాన్ మోర్చా అధ్యక్షుడు అన్నెపు సత్యనారాయణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు రమణ, గొడుగు చంద్రమౌళి, బత్తుల యాదగిరి, నెలిగొండ మత్స్యగిరి, రాజు, మాసిరెడ్డి, టంగుటూరి వెంకన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి బీఆర్ఎస్ నాయకులు



దేవరకొండ మేజర్ న్యూస్ః మండలంలోని జరుపుల తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జారుపుల సర్యానాయక్, మాజీ ఉపసర్పంచ్ జరుపుల కోటేష్ నాయక్, మాజీ వార్డు సభ్యులు తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు, వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్. అనంతరం కాంగ్రెస్ పార్టీ అందిస్తున్నటువంటి పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్, ఎంపిపి బిక్కు నాయక్ లోచన్ సింగ్, వడ్త్యా బిక్కు మాజీ ఎంపిటిసి, తదితరులు పాల్గొన్నారు.

# తమ్మర ఆలయ చైర్మన్‌గా బత్తినేని వేణుగోపాల్



కోదాడ, మేజర్ న్యూస్ : రెండో భద్రాద్రిగా పేరున్న తమ్మర సీతారామచంద్ర స్వామి ఆలయ చైర్మన్‌గా బత్తినేని వేణుగోపాల్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే శ్రీరామనవమి విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.